



డిఆర్‌డిఎ పీడీ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-నెల్లూరు

డిఆర్‌డిఎ పీడీగా వి.నాగరాజ కుమారి శనివారం బాధ్యతలు స్వీకరించారు. డిఆర్‌డిఏ పిడిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధికారిణికి మర్యాద పూర్వకంగా కలిసిన డిఆర్‌డిఏ కార్యాలయ అధికారులు ,సిబ్బంది పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు బాధ్యతలు చేపట్టిన ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హత కలిగిన అందరికి అందేలా చూస్తామని తెలిపారు.



వి. నాగరాజకుమారి

ఆక్రమణల తొలగింపునకు మాస్టర్‌ప్లాన్

మంత్రి పొంగూరు నారాయణ

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు నగరాభివృద్ధి, సింహపురి ప్రజల భవిష్యత్ సౌకర్యార్థం విజయవాడలో చేపట్టనున్న ఆపరేషన్ బుడమేరు తరహాలో నగరంలో యుద్ధప్రాతిపదికన ఆక్రమణల తొలగింపునకు మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నగర నియోజకవర్గ పరిధిలోని 16వ డివిజన్ చెక్కలతూము, సర్వేపల్లికాలువ తదితర ప్రాంతాల్లో ఇరిగేషన్, మున్సిపల్ కార్పొరేషన్, రెవెన్యూ, గ్రీన్ కార్పొరేషన్ శాఖల అధికారులతో కలిసి మంత్రి పర్యటించారు. క్షేత్రస్థాయిలో స్వయంగా మంత్రి పారుదల కాలువలను పరిశీలించి, ఆయా పరిసర ప్రాంతాల్లో పర్యటించి అక్కడ ఉన్న ప్రజలతో మాట్లాడారు. వారు అడిగి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ నగరంలోని ప్రధాన కాలువల స్థితిగతులపై సమగ్రంగా సర్వేచేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. కాలువలను ఆక్రమించుకుని అక్రమ కట్టడాలు నిర్మించి ఉంటే తొలగించేందుకు సన్నద్ధమవుతున్నట్లు చెప్పారు. భవిష్యత్ ప్రయోజనాలు, గత చేదు అనుభవాల దష్ట్యా వ్యూహాత్మక చర్యలు చేపట్టామన్నారు. ప్రజల నమ్మకం కాపాడుకోవడానికి బాధ్యతతో పనిచేస్తా తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన రెండు లక్షల 39 వేల మంది ప్రజల బాధ్యత నాపై ఉందని, దానికి అనుగుణంగా అంకితభావంతో పని చేసేందుకు తానెప్పుడు సిద్ధంగానే ఉన్నాననిమంత్రి తెలిపారు. నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 50వ డివిజన్ పినాకిని పార్క్, సమీప ప్రాంతాల్లో అన్నీ శాఖల అధికారులతో కలిసి మంత్రి నారాయణ పర్యటించారు. పార్కు స్థితిగతులు, అభివద్ధి చేయాల్సిన అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. మంత్రి వెంట కమిషనర్ సూర్యతేజ, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు.



ఆక్రమణలను పరిశీలిస్తున్న మంత్రి నారాయణ



ధర్నా చేస్తున్న విఒఏలు

విఓఎలకు పనిభద్రత కల్పించాలి

ప్రజాశక్తి-నెల్లూరు :విఒఎలు (వెలుగు యానిమేటర్స్) లకు పని భద్రత కల్పించాలని, రాజకీయ వేధింపులు, తొలగింపులు ఆపాలని, ఆరు నెలల బకాయి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా కలెక్టర్ కార్యాలయం వద్ద శనివారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. ధర్నానుద్దేశించి జిల్లా కన్వీనర్ దుగ్గిరాల అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ నూతనంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వి. ఓ. ఏ ల అక్రమ తొలగింపులు జరుగుతున్నాయి. గత నాలుగు నెలల బకాయి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మహిళా మార్ట్‌లో సరుకుల కొనుగోలుకై బలవంత టార్గెట్లు ఇచ్చే పద్ధతి రద్దు చేయాలన్నారు.కలెక్టరేట్‌లో డిఆర్‌ఒకు వినతి పత్రం అందజేశారు. అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్కె రెహనా బేగం, శాంత కుమారి, రాధా, రాజా పాల్గొన్నారు.

ఆశా వర్కర్‌ను విధుల్లోకి తీసుకోవాల్సిందే..

కొనసాగుతున్న రిలే దీక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు :తొలగించిన ఆశా వర్కర్‌ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆశా వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు.. కలెక్టరేట్ ఎదుట చేస్తున్న రిలే దీక్షలకు శనివారం నాటికి రెండో రోజుకు చేరాయి. ఆశా వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె. విజయలక్ష్మి, దుగ్గిరాల అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ అక్రమంగా తొలగించిన ఆశా వర్కర్‌ను విధుల్లోకి తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు దశల వారీ పోరాటాలు,నిరసన కార్యక్రమాలు చేపట్టినా అధికారుల్లో స్పందన కానరాకపోవడంతో విధి లేని పరిస్థితుల్లో కలెక్టరేట్ ఎదుట రిలేదీక్షలు చేపట్టాల్సి వచ్చిందన్నారు. ఆశా వర్కర్లను భయభ్రాంతులకు గురి చేస్తే పోరాటం ఆగిపోతుంది అనుకుంటే పొరపాటేనన్నారు. అక్రమంగా తొలగించిన ఆశ వర్కర్ కి న్యాయం జరిగేంత వరకు మా పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. తొలగించిన ఆశా వర్కర్ విజయమ్మను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్స్ చేస్తున్న పోరాటానికి సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి.వి.వి. ప్రసాద్, కె.అజయ్ కుమార్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు మధుసూదనమ్మ, భాగ్యమ్మ, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా, నగర కార్యదర్శి ఎస్. కె. రెహనా బేగం, కామాక్షమ్మ, సిఐటియు నాయకులు అల్లాడి గోపాల్, కె. పెంచల నరసయ్య, రాజా ఉన్నారు.




మాట్లాడుతున్న దుగ్గిరాల అన్నపూర్ణమ్మ

సమస్యలకు పరిష్కారం చూపండి..!

సబ్ కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి-కందుకూరు

నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారం కోసం సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజకు అఖిలపక్ష ప్రతినిధుల బందం వినతి పత్రం అందజేసింది. నియోజకవర్గం పరిధిలో సమస్యల పరిష్కారం కోసం అఖిలపక్ష తరపున సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి మాలకొండయ్య, సిపిఎం డివిజన్ నాయకులు జి వెంకటేశ్వర్లు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు లు శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజను కలుసుకొని వినతిపత్రం అందజేశారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని చుక్కల భూముల సమస్య పరిష్కరించాలి ,రాళ్లపాడు ప్రాజెక్టుకు పూర్తిస్థాయి సిబ్బందిని ఏర్పాటు చేయాలని, మద్యం అధిక ధరలను నియంత్రించాలి బందం వివరించింది.అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ భూముల రిజిస్ట్రేషన్ లేక రైతులు కనీస అవసరాలు, అప్పులు తీర్చుకునేందుకు, అవకాశం లేక నిరంతరం మానసిక ఆవేదన చెందుతున్నారని తెలిపారు. వర్షాభావ పరిస్థితులు వలన రాళ్లపాడు ప్రాజెక్టుకు సక్రమంగా నీరు చేరలేదన్నారు. రాత్రి పగలు తేడా లేకుండా రోజుకి వందల సంఖ్యలో వాహనాలతో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని, భవిష్యత్తులో భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం ఉంద అని వివరించారు. ఇసుక అక్రమ తరలింపును అడ్డుకోవాలని కోరారు. స్పందించిన సబ్ కలెక్టర్ తన పరిధిలో ఉన్న ప్రతి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.



సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

లోక్ అదాలత్ కేసుల పరిష్కారంలో ప్రథమ స్థానం

ప్రజాశక్తి-నెల్లూరు

జాతీయ లోక్ అదాలత్ కేసుల పరిష్కారంలో జిల్లాకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించింది. లోక్ అధాలత్ కార్యక్రమంలో జిల్లాకు సంబంధించిన కేసుల్లో అత్యధిక సంఖ్యలో పరిష్కారం లభించిందిజ రాష్ట్రంలోనే జిల్లా ప్రథమ స్థానంలో దక్కడంతో ఎస్‌పి జి.కృష్ణకాంత్‌కు శనివారం రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. గత నెల 14వ తేదిన నిర్వహించిన జాతీయ లోక్ అధాలత్ లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి, ఎక్కువ కేసులలో ఇరు పక్షాలకు సత్వర, శాశ్వత పరిష్కారం పొందేలా అవగాహన కల్పించి, 1012 కేసులు పరిష్కరించి, న్యాయ శాఖపై కేసులు భారం తగ్గిందని, రాష్ట్రంలోనే ఎక్కువ కేసులను రాజీ చేయడంలో ఎస్‌పి కీలక భూమిక పోషించడంతో జిల్లాకు ఈ గుర్తింపు లభించిందని డిజిపి ద్వారకా తిరుమలరావు పేర్కొన్నారు. రూరల్ డిఎస్‌పిజి. శ్రీనివాసరావు, డిసిఆర్‌బి ఎస్‌ఐ విజయ్ కుమార్ ఉన్నారు.



ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎస్‌పి



బాలాజీ కి బొకే ఇస్తున్న సురేష్,సుధాకర్

'నూకసాని'కి శుభాకాంక్షలు

ప్రజాశక్తి - లింగసముద్రం :ఎపి టూరిజం డెవలప్‌మెంట్ చైర్మన్‌గా డాక్టర్ నూకసాని బాలాజీ శనివారం విజయవాడలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి మండల తెలుగు యు వత ప్రధాన కార్యదర్శి బోడి సురేష్, వెంగళపురం టిడిపి నాయకులు చిట్టిపోయిన సుధాకర్ హాజరై డాక్టర్ నూకసాని బాలాజీకి శుభాకాంక్షలు తెలిపారు.విజయవాడలోనే బాలాజీ క్యాంప్ ఆఫీస్‌లో పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.



మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

పూడికతీత పనులు చేపట్టాలి : సిపిఐ

ప్రజాశక్తి-నెల్లూరు :సోమశిల నుండి నెల్లూరు వరకు ఉండే పంట కాలువలోని పూడికను వెంటనే తీయాలి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు షానవాజ్ డిమాండ్ చేశారు.శనివారం సంతపేటలోనే సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల తొమ్మిదో తేదీ కలెక్టర్ గారిని కలిసి రైతంగ సమస్యల గురించి పంట కాలువల గురించి అర్జీ అందజేశారు. సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నంది పోగు రమణయ్య, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నెల్లూరు రమణయ్య, చాంద్ బాషా ఉన్నారు.

దేవదాసుకు పరామర్శ


ప్రజాశక్తి-కందుకూరు

ఇటీవల కుక్క దాడి చేయడంతో తీవ్రంగా గాయపడి ఇంటి దగ్గర చికిత్స పొందుతున్న మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు వర్ల దేవదాసు మాదిగ ను మాదిగ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు, మాదిగ సోషల్ మీడియా రాష్ట్ర కో-ఆర్డినేటర్ చంద్ర పరామర్శించారు. త్వరగా కోలుకొని మరలా ఉద్యమంలో చురుకుగా పాల్గొనాలని బిక్షాలు మాదిగ ఆకాంక్షించారు.

వైభవంగా అభిషేకం

ప్రజాశక్తి-కందుకూరు

అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మూడో రోజు శుక్రవారం అంకమ్మ తల్లి అమ్మవారికి ఉదయం అమ్మవారికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో వైభవంగా అభిషేకం నిర్వహించారు.ఉభయ దాతలుగా నవ్వులూరి సుధీర్ ధర్మపత్ని ప్రమీల, కట్టా వీరాంజనేయులు ధర్మపత్ని విజయలక్ష్మి అమ్మవారి సేవలో పాల్గొన్నారు. సాయంత్రం వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఈవో కష్ణవేణి, భక్తులు పాల్గొన్నారు.



చేపల ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు

కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ

ప్రజాశక్తి-నెల్లూరు

మత్స్యకారులకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తోందనికేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయమంత్రి భుపతిరాజు శ్రీనివాసవర్మ పేర్కొన్నారు. శనివారం నగరంలోని టౌన్ హాలులో రాష్ట్ర ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ 3వ ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని కేంద్ర భారీ పరిశ్రమలు ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, ఎంపి సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సర్వేపల్లి శాసనస భ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో చేపల ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. మత్స్యకారులకు రాయితీలు ఇచ్చి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్స హిస్తుందన్నారు. రాష్ట్రంలో పోర్టులు, జెట్టీలు, ఫిష్ లాండ్స్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. మత్స్యకారులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తమిళనాడు చెందిన కడలూరు జాలర్లు నెల్లూరు ప్రాంతంలో ప్రవేశించడం వల్ల స్థానిక మత్స్యకారులు ఇబ్బంది పడుతున్నారని ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తామని మంత్రి తెలియజేశారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే నెల్లూరు చేపల పులుసు కు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ కష్ణపట్నం పోర్టుకు కంటైనర్లు తిరిగే వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నెల్లూరులో ఓడరేవును ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రికి ఆయన తెలియజేశారు. మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, బిజెపి పార్టీ ప్రతినిధులు సురేష్ రెడ్డి, వంశీధర్ రెడ్డి, మత్స్యకార సంఘాల నాయకులు పోలయ్య, మత్స్యశాఖ జేడి నాగేశ్వరరావు అసిస్టెంట్ డైరెక్టర్లు రంగనాథ్, శ్రీనివాసరావు ఉన్నారు.



మాట్లాడుతున్న కేంద్ర మంత్రి

మత్స్య సంపద వినియోగాన్ని పెంచాలి

దైనందిత ఆహారపు అలవాట్లలో మత్స్య సంపద వినియోగాన్ని గణనీయంగా పెంచవలసిన ఆవశ్యకత ఎంతో ఉందని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పేర్కొన్నారు.శనివారం నగరంలోని వి ఆర్ సి గ్రౌండ్స్ లో జాతీయ మత్స్య అభివద్ధి సంస్థ, మత్స్యకార సంక్షేమ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడవ రాష్ట్ర ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ ను కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖల సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ప్రారంభించారు. కేంద్ర మంత్రితోపాటు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తిన కార్తీక్, మత్స్యకార సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోలయ్య పాల్గొన్నారు. ముందుగా నారాయణస్వామి చిత్రపటానికి పూలమాలలతో గౌరవించిన కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ వివిధ మత్స్యకార ఉత్పత్తుల స్టాల్స్ ను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ అనేక వ్యాధులకు విరుగుడుగా ఆహారపు అలవాట్లలో చేపలు, రొయ్యలు తదితర సముద్ర ఉత్పత్తులను ఉపయోగించాలని వైద్యులు సైతం సలహాలిస్తున్నా రన్నారు. ముఖ్యంగా అల్జీమర్స్, పార్కిన్ సన్స్ వంటి దీర్ఘకాల వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే తప్పనిసరిగా చేపలు తినాలన్నారు. జ్ఞాపక శక్తి పెంపొందేందుకు ఆహారంలో చేపలు తప్పనిసరన్నారు. అందుకోసమే మత్స్య సంపద వినియోగాన్ని పెంచుటకు ఇటువంటి ఫుడ్ ఫెస్టివల్స్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ నాగేశ్వరరావు, శాసన మండలి మాజీ సభ్యులు వాకాటి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

'ఒవెల్' విద్యార్థుల ప్రతిభ

పలువురికి మెడికల్ సీట్లు

ప్రజాశక్తి -నెల్లూరు

నెల్లూరు మాగుంటల లే అవుట్ వద్దనున్న ఓవెల్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించిప్రతిష్టాత్మక మెడికల్ కళాశాలలో సీట్లు సాధించినందుకు గర్వకారణంగా ఉందనిఓవెల్ విద్యాసంస్థల చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ రంగి శెట్టి వేణు సిఇఒ ప్రమీల పేర్కొన్నారు. శనివారం ఆమె మాట్లాడారు. ఎం.వి. సుభావరి (ప్రభుత్వ మెడికల్ కళాశాల నంద్యాల) ఎస్. కిషోర్ (నారాయణ మెడికల్ కళాశాల నెల్లూరు) ఎం.సాయి లక్ష్మణ్ యాదవ్ (నారాయణ మెడికల్ కళాశాల నెల్లూరు) ఓ. శివ సిసిర్ (ఆశ్రమం మెడికల్ కళాశాల ఏలూరు) ఎన్. రమ్యశ్రీ (ప్రభుత్వ మెడికల్ కళాశాల కడప) సీట్లు సాధించినట్లు తెలిపారు. పాన్ ఇండియా స్థాయి లెక్చరర్స్ చే బోధన ప్రతి తరగతిలో పరిమితి విద్యార్థులనే ఉంచి వ్యక్తిగత శ్రద్ధ కనపరుస్తున్నట్లు తెలిపారు. ఆధునిక విధానాలతో ముందుకు సాగ డమే ఓవెల్ విజయాలకు మూల కారణమని తెలిపారు. ఓవెల్ విద్యా సంస్థల జి.ఎం. మహదేవ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాలు డి జి యం కాలేజ్ టీం లీడర్ సుధీర్ బాబు, బైపిసి టీమ్ లీడర్, ఏ.జీ.మ్ గంగాధర్, ఎగ్జిక్యూటివ్ ఇన్‌ఛార్జి ఎఎం విద్యా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తల్లిదండ్రులు ఎంత ఉత్సాహంగా ఉన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

వరిగొండలో 'కాకాణి' పర్యటన

ప్రజాశక్తి - తోటపల్లిగూడూరు :వైసిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి శనివారం మం డలం వరిగొండలో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా గోవ ర్ధన్ రెడ్డి వరిగొండ గ్రామంలో ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్న వైసిపి నాయకులు గుండాల రవీంద్రా రెడ్డి ని పరామర్శించారు. అనంతరం ఆయన కార్యకర్తలతో పలు విషయాలు చర్చించారు. అనంతరం గోవర్ధన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కోట్లపూడి సుధాకర్ కుమారుని వివాహానికి హాజరై శుభాకాంక్షలు అందజేశారు. వైసిపి మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, నాయకులు చిల్లకూరు సుధీర్ రెడ్డి, కా మిరెడ్డి దయాకర్ రెడ్డి, నెల్లిపూడి సునీల్ కుమార్ రెడ్డి, గూడూరు విష్ణు మోహన్ రెడ్డి పాల్గొన్నారు.





నూకసాని బాలాజీకి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంఎల్ఎ ఇంటూరి

'ఇంటూరి' అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డు కార్పొరేషన్ చైర్మన్ గా శనివారం బాధ్యతలు స్వీకరించిన దామచర్ల సత్యను విజయవాడలోని వారి ఛాంబర్‌లో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరారవు, నాగేశ్వరరావు,ప్రకాశం జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ నూకసాని బాలాజీకి కూడా ఆయన ఛాంబర్‌లో కలిసి ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరావు, చల్లా శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు. వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, కందుకూరు పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, అల్లం వెంకటేశ్వర్లు ఉన్నారు.



రైతులకు సర్టిఫికేట్లు అందిస్తున్న దృశ్యం

రైతులకు సర్టిఫికెట్లు అందజేత


ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు కృషి విజ్ఞాన కేంద్రంలో పిఎం కిసాన్ కార్యక్రమాన్ని రైతులకు, రైతు మహిళలకు ప్రత్యక్ష వీక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవికె సీనియర్ శాస్త్రవేత్త డా.జి.ప్రసాద్ బాబు మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి .నరేంద్ర మోడి మహారాష్ట్రలో 18 వ విడత పిఎం .కిసాన్ పథకంలో భాగంగా 9 కోట్ల మంది రైతుల ఖాతాలలో 20,000 కోట్ల పైచిలుకు ధనాన్ని పెట్టుబడి సాయంగా జమ చేసినట్లు తెలిపారు. 'కెవికె' దత్తత గ్రామాల్లో ఎంపిక చేసుకున్న రైతులకు వరి లో స్వల్పకాలిక ఎన్.ఎల్.ఆర్.-3354 రకం విత్తనాలను, ఆశీల్ కోడి పిల్లలను, స్టైలో, హెడ్జ్ లుసర్న్ గడ్డి విత్తనాలను ప్రదర్శన క్షేత్రాల నిర్వహణలో భాగంగా అందించినట్లు తెలిపారు.కార్యక్రమంలో శాత్రవేత్తలు డా.వెంకటేష్, డా.జ్యోతి, డా.శ్రీరంగ, డా.నీహారిక, మయంక్, వివేక్, ప్రకతి వ్యసాయ శిక్షకురాలు ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ కూలర్ బహూకరణ

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు మున్సిపల్ కార్యాలయానికి ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా పట్టణ టిడిపి కోశాధికారి కొత్తూరు సుధాకర్ రావు, వారి సోదరులు లైఫ్ స్టైల్ చిట్టి ఇద్దరూ కలిసి రూ.10 విలువైన వాటర్ కూలర్ ను మున్సిపల్ కమిషనర్ కే అనూషకు అందజేశారు. ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు సుధా బ్రదర్స్ ను అభినందించారు. పట్టణ టిడిపి అధ్యక్షులు ధామల్లేశ్వరరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఉప్పుటూరు శ్రీనివాసులు ఉన్నారు.



బెల్ట్‌షాపులు తొలగించాలి

ప్రజాశక్తి-గుడ్లూరు

మండలంలోని చిన్నలాటరపీ గ్రామంలో బెల్ట్ షాపులు వెంటనే తొలగించాలని 30 కుటుంబాలకు చెందిన మహిళలు గుడ్లూరు పోలీస్ స్టేషన్ దగ్గర శనివారం ఆందోళన చేపట్టారు. చిన్న లాటరపీలో ఎక్కడపడితే అక్కడ మద్యం విక్రయాలు జరుపు తున్నారని, వందలాది కుటుంబాల్లో మద్యానికి బానిసై కుటుంబాలు దివాలా తీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం పోలీసులకి వినతి పత్రం అందజేశారు


ముఖ్య అతిథులను సన్మానిస్తున్న దృశ్యం

ర్యాగింగ్ నివారణపై ప్రత్యేక తరగతులు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం సాయంత్రం ర్యాగింగ్ నివారణపై ప్రత్యేక తరగతులు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ తరగతులను తిప్ప ఎస్ఐ భోజ్యా ముఖ్యఅతిథిగా విచ్చేసి బీటెక్ విద్యార్థులకు ర్యాగింగ్‌పై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, మిస్ బిహేవియర్ తదితర అంశాలను ఇతర విద్యార్థులపై చేస్తే ఇండియన్ పీనల్ కోడ్ ప్రకారం శిక్షా అర్హులు అవుతారని, కావున తోటి విద్యార్థిని, విద్యార్థులతో మిత్ర బృందంగా ఉండాలే గానీ మరో విధంగా ఉండకూడదని తెలియజేశారు. తీవ్రత మించితే నగదు ఫైన్‌తో పాటు జైలు శిక్ష కూడా అనుభవించాలని వివిధ సెక్షన్లు విద్యార్థినీ, విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆర్ వి రమణారెడ్డి, హెచ్ అండ్ ఎస్ హెచ్ఒడి డాక్టర్ కె.లక్ష్మి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ కె.రామశ్రీనివాసరావు

చట్టాలపై మహిళలకు అవగాహన

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో శనివారం జిల్లా న్యాయ సేవాధికారిక సంస్థ ఆధ్వర్యంలో "విధాన్ సే సమధాన్" పేరుతో మహిళలకు చట్టాలు, సంక్షేమ పథకాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ కె.రామశ్రీనివాసరావు హాజరై, మహిళలు నేటి సమాజంలో చట్టాలు తెలుసుకొని మంచిగా మెలగాలని, గృహ హింస చట్టం, మనో వృత్తి వరకట్నం, సంక్షేమ పథకాలు తదితర చట్టాలు, అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి ఎం.శోభ మాట్లాడుతూ మహిళలు చట్టాలు తెలుసు కొని ధైర్యంగా పోరాడి, గౌరవ జీవితం గడిపాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుదాకర్, అడిషనల్ జుడీషియల్ ఫస్టు క్లాసు మేజిస్ట్రేట్ జి.విక్రమ్‌సిన్హా, సిడిపిఒ సౌజన్య, న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు కె.సురేంద్ర రెడ్డి, లీగల్ ఎయిడ్ మెంబర్ ఐ.సాయి ప్రసాద్, న్యాయవాదులు ఎస్.ఎక్స్. కెనడీ, జయలక్ష్మి, రిసోర్స్ పర్సన్ కె.స్వరూప, రూరల్ ఎస్ఐ కె.తిరుమలరెడ్డి, లోక్‌అదాలత్ మెంబర్ ఎం.మాలకొండారెడ్డి, ఎసిపిడి ఒ.శారద, మహిళలు పాల్గొన్నారు.

బోర్లకు మరమ్మతులు

ప్రజాశక్తి-కావలి



కావలి పాతూరు 5వ వార్డులో మరమ్మతులకు గురైన ఐదు బోర్లకు టిడిపి నేత జనిగర్ల మనోహర్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం తన సొంత నిధులతో టిడిపి నాయకులు జనిగర్ల మనోహర్ యాదవ్ మరమ్మతులు చేయించారు. గత కొన్ని నెలలుగా పాతూరి ప్రాంతంలోని పలుబోర్లు మరమ్మతులకు గురి కావడం జరిగింది. ఈ పరిస్థితుల్లో నీటి సమస్య తీవ్రంగా తలెత్తింది. అంతేకాక ప్రజలు కూడా నీటి కోసం అల్లాడిపోయారు. ఈ విషయాన్ని అక్కడ ఉన్న మహిళలు టిడిపి నేత జనిగర్ల మనోహర్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మనోహర్‌యాదవ్ సమస్యను ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎంఎల్‌ఎ ఆదేశాల మేరకు జనిగర్ల మనోహర్ యాదవ్ బోర్లు మరమ్మతులు చేయించారు. 5వ వార్డ్ టిడిపి నేత జనిగర్ల మనోహర్ యాదవ్ తన సొంత నిధులతో 5వ వార్డ్‌లోని ఐదు బోర్లను మరమ్మతులు చేయించి కొంతమేర నీటి సమస్యను తీర్చడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా జనిగర్ల మనోహర్ యాదవ్ మాట్లాడుతూ ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు బోర్లు మరమ్మతులు చేయించినట్లు పేర్కొన్నారు. కావలి పాతూరులో నీటి సమస్య పరిష్కరించేందుకు ఎంఎల్‌ఎ ప్రత్యేక చర్యలు తీసుకొని అధిక సంఖ్యలో ట్యాంకర్లను పంపించినట్లు తెలిపారు. ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డి చొరవ తీసుకోవడంతో నీటి సమస్య పరిష్కరించినట్లు వివరించారు. తనవంతుగా సొంత నిధులతో బోర్లు మరమ్మతులు చేయించినట్లు ఆయన వివరించారు. బోర్లు మరమ్మతులు చేయించడంతో పలువురు జనిగర్ల మనోహర్ యాదవ్ ను అభినందించారు.

గాంధీజీ విగ్రహానికి నివాళులు

ప్రజాశక్తి-కావలి


గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాలకొండారెడ్డి

సమాజంలో విద్యార్థులు యువత గాంధీజీ సిద్ధాంతాలపై అవగాహన పెంచుకొని సామాజిక స్పృహతో జీవితంలో ఎదగాలని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.మాలకొండారెడ్డి పేర్కొన్నారు. ఇందుకూరుపేట మండలం పల్లిపాడు గాంధీ ఆశ్రమంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ నేటి యువత వ్యసనాలకు దూరంగా దేశభక్తిని పెంచుకొని దేశ ప్రగతికి తోడ్పడాలని కోరారు. గాంధీజీ అహింసా మార్గం ద్వారా నైతిక విలువల ద్వారా జీవన విధానాన్ని నిర్మించుకోవాలని కోరారు. అవినీతి రహిత, మద్యం రహిత గ్రామ స్వరాజ్యాన్ని నిర్మించడానికి ప్రతి సమాజం నిరంతరం ప్రజలను మేల్కొల్పుతూ కృషి చేయాలన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం జీవితాంతం విద్వేష ప్రాణత్యాగం చేసిన మహాత్మా గాంధీ సిద్ధాంతాలపై కళాశాలలో పాఠశాలలో నిరంతరం అవగాహన కల్పించి, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగులు నిరంతరం కృషి చేయాలని కోరారు.

రోడ్డును కమ్మేస్తున్న కంపచెట్లు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

నిత్యం రద్దీగా ఉండే నెల్లూరు – మైపాడు రోడ్డుకు ఇరువైపుల కంపచెట్లు చేరి ప్రమాదకరంగా మారాయి. నిత్యం టూరిస్టులతో పాటు అత్యధిక వాహనాలతో మైపాడు రోడ్డు ఎప్పుడు రద్దీగానే ఉంటుంది. అయితే ప్రమాదకరంగా కంపచెట్లు విస్తారంగా పెరిగి మైపాడు రోడ్డును కమ్మేస్తున్నాయి. వాహనదారులకు నిత్యం ఈ కంపచెట్లు ఇబ్బందికరంగా మారాయి. ముఖ్యంగా రాత్రులు కంపచెట్లు రోడ్డును సగంమేర ఆక్రమించుకోవడంతో వాహనదారులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు. నరసాపురం నుండి మొత్తలు వెళ్లే మార్గంలో ఎక్కువగా కంప చెట్లు రోడ్లను ఆక్రమించాయి. ఒక్కో చోట అయితే కనీసం రోడ్డు 18 అడుగులు కూడా లేని పరిస్థితి ఆర్‌అండ్‌బి అధికారులు రోడ్డుపై దృష్టి సారించకపోవడంతో దాదాపు సంవత్సర కాలం నుంచి ఇలానే కంప చెట్లు ప్రమాదకరంగా ఉన్నాయి. ఎదురు ఎదురుగా రెండు వాహనాలు వెళ్లే పరిస్థితి ఈ మార్గంలో కనపడటం లేదు. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి కంప చెట్లను తొలగించి ప్రమాదాలను నివారించే విధంగా చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

గ్రామ సింహాలతో బెంబేలు..

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని గండిపాలెం గ్రామ సింహాల గుంపు స్వైర విహారంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఈ సందర్భంగా ఆదివారం గండిపాలెం గ్రామంలో ప్రతిరోజు కుక్కలు పిల్లలపై పెద్దలపై ఎప్పుడు ఏం జరుగుతుందనే భయం గుప్పెట్లో విద్యార్థులు చిన్నారులు తల్లిదండ్రులతో పాటు ప్రయాణికులు స్థానికులు బెంబేలెత్తుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పంచాయతీ అధికారులు స్పందించి ప్రాణహాని ఏర్పడక ముందే చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు ఆహ్వానం

ప్రజాశక్తి-దగదర్తి


పరిశీలిస్తున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు నెలకొల్పేందుకు వ్యాపారవేత్తలు ముందుకు రావాలని నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఊచగుంట పాలెంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పులిచర్ల వెంకట నారాయణ రెడ్డి కుమారులు పృథ్వీ తదితరులు ఏర్పాటు చేసి మారుతి ఆగ్రో ప్రోడక్ట్స్ మిల్‌ను ఆయన శనివారం ప్రారంభించారు. ముందుగా ప్లాంట్ వద్దకు చేరుకున్న ఎంపి వేమిరెడ్డికి నారాయణరెడ్డి, ఇతర ముఖ్య నాయకులు, తదితరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్లాంట్ అంతా కలియ దిరిగిన ఎంపి ప్లాంట్ విశేషాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు వేదికపై ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యాపారవేత్తలు పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానికులకు ఉపాధి కల్పించాలన్నారు. గతంలో వింజమూరు జెడ్‌పిటిసిగా నారాయణరెడ్డి ప్రజలకు విశేష సేవలు అందించారన్నారు.

ఆయన తన తమ్ముడు నాగిరెడ్డి చనిపోతే పులిచర్ల నాగిరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ఉదయగిరి మెట్టప్రాంతంలో ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహించారని కొనియా డారు. సేవా కార్యక్రమాలు నిర్వహించి మంచిపేరు తెచ్చుకున్నారని ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాలలో బ్లడ్ క్యాంపులు, ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి 5వేల మందికి హెపటైటిస్ – బి వ్యాక్సిన్‌ను అందించడంతో పాటు దాదాపు 2400మందికి కంటి ఆపరేషన్లు చేయించారన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకిచ్చిన హామీలు అమలు చేయాలి

ప్రజాశక్తి-జలదంకి



మాట్లాడుతున్న నాయకులు

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం, సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక సురే చెంచురెడ్డి భవన్‌లో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన రైతుసంఘం జిల్లా నాయకులు రావి మాల్యాద్రి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కావలి కాలువ ద్వారా సోమశిలాల జలాలను నారుమడులకు అందజేయాలన్నారు. అలాగే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పంట కాలువలను, చెరువు పూడిక తీత పనులను చేపట్టాలని కోరారు. సబ్సిడీ ద్వారా రైతులకు విత్తనాలు ఎరువులను కూడా అందజేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా కౌలు రైతులకు రైతు భరోసా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. జలదంకి మండల సిపిఎం నాయకులు ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను ఇప్పటివరకు ఏదీ అమలు చేయలేదని ఆరోపించారు. గత ప్రభుత్వం కూడా రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం వల్లే అధోగతి పాలైందన్నారు. వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టాల్సిన కార్యక్రమాల చేపట్టి రైతన్నలను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి మేలంగి ఆంథోనీ బాబు, రైతు సంఘం సభ్యులు గోసు ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు కుట్టుబోయిన తిరుపాలు పాల్గొన్నారు.


శ్రమదానం చేస్తున్న విద్యార్థులు

పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాలలో శనివారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని అసోసియేట్ డీన్ డాక్టర్ జి.కృష్ణారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్థానిక కళాశాలలో పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా కృషి చేయాలని, పరిశుభ్రతకు ప్రతిఒక్కరూ అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, కళాశాలను పరిశుభ్రతగా ఉంచుకొని మనం ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. అనంతరం పరిపాలన భవనం ఎదుట గడ్డిని తొలగించి ప్రతిఒక్కరూ జాతీయ సేవా పథకం చేసే కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ప్రతిఒక్కరూ గ్రామం, పట్టణాలలో పరిశుభ్రత లక్ష్యంగా ప్రజలలో అవగాహన కల్పించి, వారిలో చైతన్యం తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్ జి.రమేష్, డాక్టర్ నారాయణస్వామి, డాక్టర్ మాధవి, డాక్టర్ అశోక్, విద్యార్థులు నాగజ్యోతి, చాంద్ బి, నాగ నిషిత, స్వాతి, సత్య సాయినాథ్, రామాంజనేయరెడ్డి, మణి, వెంకట్, భార్గవ్, మహేశ్వరరావు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



ఆర్‌డిఓను కలిసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు ఆర్‌డిఒగా శనివారం బాధ్యతలు స్వీకరించిన భూమిరెడ్డి పావనిని టిడిపి మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్‌డిఒను కలిసిన వారిలో ఆత్మకూరు రూరల్ మండల టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు సుంకర పెంచల చౌదరి, కేతా విజయ భాస్కర్ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు తలచిరు బాబునాయుడు, జిల్లా రైతు సంఘం కార్యదర్శి మద్దినేని నారాయణ, అప్పారావుపాలెం గ్రామ టిడిపి నాయకులు చంద్ర మల్లికార్జున్ నాయుడు, నాగినేని పెంచల్ నాయుడు, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు పయ్యావుల మారుతి నాయుడు ఉన్నారు.

9నుంచి దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్


మాట్లాడుతున్న టి.శ్రీనివాసరావు

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రయివేటు మద్యం దుకాణాల కోసం దరఖాస్తులు చేసుకుంటున్న ప్రక్రియ సజావుగా కొనసాగుతుందని 9వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ టి.శ్రీనివాసరావు అన్నారు. ఆత్మకూరు పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం శనివారం ఆయన తనిఖీ చేశారు. ఏ మేరకు దరఖాస్తులు నమోదైయ్యాయో అడిగి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రయివేట్ మద్యం దుకాణాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. లైసెన్స్ ఫీజు రూ.2లక్షల అని తెలిపారు. జిల్లాలో 178 దుకాణాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. 11వ తేదీ నెల్లూరులోని కస్తూర్బా కళాక్షేత్రంలో కలెక్టర్ సమక్షంలో పక్కింటి దుకాణాల లాటరీ నిర్వహిస్తున్నట్లు అవిదక్కిన వారికి దుకాణం అప్పజెప్పనున్నట్లు ఆయన వివరించారు. ఇతర రాష్ట్రాల నుండి మద్యం సరఫరా చేసిన నిల్వ ఉంచిన సారాయి రాసిన కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయనున్నట్లు డిసిపి తెలిపారు. జిల్లాలో అన్ని ఎక్సైజ్ స్టేషన్లో దరఖాస్తుల ప్రక్రియ పరిశీలిస్తున్నామన్నారు. ఆన్‌లైన్‌లోను దరఖాస్తు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. వారివెంట సిఐ రమణమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

ఇందుకూరుపేటలో పడకేసిన పారిశుధ్యం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ఒకవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛతకు ప్రాధాన్యతనుస్తుంటే ఇందుకూరుపేట మండలం ఇందుకు మినహాయింపు అన్న చందంగా తయారైంది. ఇందుకూరుపేట మండల కేంద్రం కొత్తూరు పంచాయతీ పరిధిలో పారిశుధ్యం పూర్తిగా పడకేసింది. అసలే విషజ్వరాలు, సీజనల్ వ్యాధులతో ప్రజలు బాధపడుతుంటే కొత్తూరు పంచాయతీలో అనేక రకాలైన వ్యర్థాలతో ఎక్కడ వేసిన చెత్త అక్కడే పేరుకుపోయింది. రోజులు తరబడి వ్యర్థాలు నిల్వ ఉండడంతో ప్రజలకు దుర్గంధంతోపాటు, దోమలు పెరిగిపోయి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. సాక్షాత్తు మండల కేంద్రం పరిస్థితి ఇలా ఉంటే మిగతా ప్రాంతాల పరిస్థితి ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రులు విషజ్వరాలతో కిటకిటలాడుతుంటే అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తూ పారిశుధ్యాన్ని పెడచెవిన పెట్టారు. కనీసం పారిశుధ్య పనులు చేయిస్తూ, బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తూ, దోమలు నివారించాలని స్థానికులు కోరుతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు కొత్తూరు గ్రామాన్ని పట్టించుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని స్థానికులు కోరుతున్నారు.

నిరుపేదకు చేయూత



ప్రజాశక్తి-కావలి : స్థానిక తుపాన్ నగర్‌లోని సంయుక్త నృత్య కళా నిలయంలో నాట్య గురువు గంగపట్నం లిఖిత ఆధ్వర్యంలో బాదుల్లా అనే నిరుపేద కుటుంబానికి బియ్యం కట్ట వితరణంగా అందజేశారు. సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగపట్నం సురేంద్ర, నృత్య శిక్షణ నేర్చుకుంటున్న విద్యార్థులు పాల్గొన్నారు. నాట్య గురువు గంగపట్నం లిఖిత మాట్లాడుతూ తమ నృత్య కళానిలయం ద్వారా పేదలకు సహాయం దాతలు వినోద్ కుమార్, భానుకుమార్‌లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు.


గేదెకు చికిత్స చేస్తున్న దృశ్యం

పశువులకు చికిత్స

ప్రజాశక్తి-మర్రిపాడు

పశుగణాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా రాష్ట్రీయ గోకుల్ మిషన్ సౌజన్యంతో ఉచిత పశుగర్భకోశ చికిత్స కార్యక్రమాన్ని పశువైద్య కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ డిడి శ్రీనివాసులు మాట్లాడుతూ పశువులపై రైతులు అప్రమత్తంగా ఉండి వ్యాధుల నివారణకు ఎప్పటికప్పుడు పశు వైద్యులను సంప్రదించాలన్నారు. పశువుల్లో ఎదకు రాని, తిరగ కట్టే పశువులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గేదెలకు, మేకలకు, గొర్రెలకు, కుక్కలకు గొంతు వాపు నివారణ టీకాలు వేసి, దూడలకు నట్టల నివారణ మందులు, పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ప్రభుత్వం రూ.17వేలు విలువగల పశువుల వ్యాధి నివారణ టీకాలు పంపిణీ చేశారు. పాడి రైతులకు డాక్టర్లు పలు సూచనలు సలహాలిచ్చారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గురుజయంతి, టిడిపి మండల అధ్యక్షులు ఆరికట్ల జనార్ధన్ నాయుడు, మాజీ అధ్యక్షులు శాఖమూరి నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.



మౌలిక వసతులు ఏర్పాటు

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలోని శకునాలపల్లి పంచాయతీ సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామంలో పలు ప్రజా ప్రయోగ మౌలిక వసతి సదుపాయ కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగా శనివారం బోడబండ ఎస్‌సి కాలనీలో సిస్ట్రన్ మినీట్యాంక్ నిర్మించి కొళాయిలు ఏర్పాటు చేశారు. కాలనీలోని ఎంట్రెన్స్ డిపి స్కీమ్ చుట్టూ కంపచెట్లు తొలగించి డిపి స్కీము రిపేరుకు ప్రణాళికలు రచించారు. అనంతరం కురపల్లి గ్రామంలో ట్యాంక్ దగ్గర పైపు లైన్ మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి కరిముల్లా మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు ఎటువంటి సమస్యలున్న గ్రామపంచాయతీ దష్టికి తీసుకు రావాలని తెలిపారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తెస్తున్నట్లు ఆయన తెలిపారు. సర్పంచ్ సూచనల మేరకు త్వరలోనే గ్రామ పంచాయతీలో కొళాయిలు లీకుల అరికట్టడానికి నూతన కొళాయి ఏర్పాటు చేస్తామని తెలిపారు.



హామీలను తక్షణమే అమలు చేయాలి

ప్రజాశక్తి-ఉలవపాడు

సిపిఎం ఉలవపాడు కార్మిక శాఖా కార్యదర్శిగా ఎస్.డి గౌస్ బాషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జివిబి కుమార్ తెలిపారు. శనివారం సిపిఎం కార్మిక శాఖా మహాసభ ఇందిరావతి అధ్యక్షతన జరిగింది. మహాసభకు పరిశీలకులుగా మండల పార్టీ కార్యదర్శి జీవీబీ కుమార్ పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అందుకోసం 15వ తేదీ తర్వాత ప్రచారోద్యమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఉలవపాడు లో అర్హతఉన్న అంగన్‌వాడీ, ఆటో పంచాయతీ కార్మికులకు ఇళ్లస్థలాలు ఇచ్చి శ్రామిక నగర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ శాఖా మహాసభలో సిపిఎం నాయకులు ఎస్.డి. జహీర్, ఎస్.కె సుల్తాన్, కొమరగిరి శేషమ్మ తోపాటు ఆటో, అంగన్వాడీ కార్మికులు పాల్గొన్నారు.

'అదాని' స్కూల్లో దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు


విద్యార్థుల నృత్య ప్రదర్శనలు

అదాని వరల్డ్ స్కూల్‌లో ముందస్తు దసరా ఉత్సవాలు అత్యంత ఘనంగా మొదలయ్యాయి. దసరా ముందస్తు వేడుకల్లో భాగంగా శనివారం ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ సిరియాల మాట్లాడుతూ చెడును పారద్రోలి మంచిని ఆహ్వానించాలన్నదే దసరా పర్వదిన ఉద్దేశమన్నారు. అందరూ సుఖంగా సంతోషంగా ఉండాలని, మంచి ఆలోచనలను కలిగి ఉండాలని అప్పుడే మంచిగా సమాజంలో రాణించబడుతామని ఆయన తెలియజేశారు. విద్యార్థి దశ నుండే మంచిని అలవాటు చేసుకోవాలని హెచ్‌ఎం సూచించారు. ఈ వేడుకల్లో పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కా ర్యక్రమాలలో పాల్గొని నృత్యాలు చేశారు. విద్యార్థులు వారి ఉపన్యాసాలతో దసరా ప్రాముఖ్యతను తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ సిరియాల రావణాసుర సంహారణాన్ని గుర్తు చేస్తూ రావణాసురుడిని బొమ్మని దహించి కీడుని పారద్రోలి మంచికి ఆహ్వానం పలికారు. అలాగే అమ్మవారి నవరాత్రుల గురించి తెలుపుతూ అమ్మవారి అవతరాల ద్వారా చాలా విషయాలలో ఎలా మెలగాలో నేర్చుకోవచ్చని ప్రతి విద్యార్థిలో ధైర్యంతో విజయాన్ని సమయ స్ఫూర్తితో ఆపదలో గెలుపును ఎలా గెలవాలో తెలియజేశారు. కార్యక్రమంలో అకాడమిక్ హెడ్ రా బిన్, కో ఆర్డినేటర్‌లు ఉష, సుమన్, దేవకీ ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు, సహోపాధ్యాయ బృందానికి, తల్లిదండ్రులకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.


రికార్డులు పరిశీలిస్తున్న జగదీశ్వర్‌రెడ్డి

ఎక్సైజ్ స్టేషన్‌లో తనిఖీ

ప్రజాశక్తి-ఉదయగిరి

ఎక్సైజ్ కార్యాలయాన్ని జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస రావు, జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జగదీశ్వర్‌రెడ్డి కలిసి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన మద్యం పాలసీ విధి విధానాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిఐ లక్ష్మణస్వామి, ఎస్ఐ పూర్ణ కుమార్ పాల్గొన్నారు.

చిరుద్యోగులపై రాజకీయ వేధింపులు తగునా..

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రభుత్వాలు మారిని ప్రతిసారీ రాజకీయ నాయకుల వేధింపులకు చిరుద్యోగుల జీవితాలు చితికిపోతున్నాయి. గతంలో అధికార పార్టీకి అనుకూలంగా పని చేశారని, ప్రస్తుతం అధికారం తమ చేతికి వచ్చిందని, తమకు నచ్చిన వారిని, తాము కోరుకున్న ప్రాంతంలో నియమించుకొని తమ పనులు చక్కబెట్టుకొనేందుకు, తమ అధికార ఆధిక్యతను చాటుకొనే క్రమంలో అనేక మంది చిరుద్యోగులు ఉపాధిని కోల్పోవడంతో వారి కుటుంబాలు రోడ్లపాలవుతున్నాయి. రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు మాత్రం తమ ప్రభుత్వ పాలనలో ఉద్యోగులపై ఎటువంటి కక్ష సాధింపు చర్యలకు తాము పాల్గొనబోమంటూ పత్రికల్లో ప్రకటనలు చేస్తున్నప్పటికీ మండల స్థాయి, కింది స్థాయి నాయకత్వం చిరుద్యోగులపై వ్యవహరిస్తున్న తీరుపట్ల సర్వత్రా నిరసన జ్వాలలు రాజుకుంటున్నాయి. అందులో భాగంగానే జిల్లాలో ఆశాకార్యర్తలు కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇదిలా ఉంటే ఎన్నికల సమయంలో విఓఏలకు చేసిన హామీలను అమలు చేయాలంటూ దశల వారీ నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల సమయంలో రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉచిత ఇసుక పాలసీని అమలు చేస్తామని నమ్మకంగా హామీలు ఇచ్చారు. ఈ హామీలు నీటి బుడగల వలే మారిపోయాయి. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వంద రోజులు పూర్తియినప్పటికీ ఉచిత ఇసుక హామీ అమలుకు నోచుకోకపోవడంతో భవన నిర్మాణ కార్మిక సంఘం నిరసన కార్యక్రమాలను ప్రారంభించింది. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం నిత్యావసర వస్తువుల ధరలు మండిపోతున్నాయి. పప్పు.. ఉప్పు.. నూనె ధరలు సామాన్య మానవుడికి అందనంత దూరానికి చేరకున్నాయి. ప్రజా సమస్యలపై పోరాటం చేయాల్సిన రాజకీయ నాయకులు తమ సొంత లాభం కోసం రాష్ట్రంలో అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ కండువా కప్పుకోవడం పరిపాటిగా మారిపోయింది. మంత్రి నారాయణ నగరంలో పర్యటిస్తూ ఆపరేషన్ బుడమేరు పక్కాగా అమలు చేస్తామంటూ ప్రకటనలు చేయడంలో పంట కాలువల సమీపంలో నివాసాలు ఉన్న నిరుపేదలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. నగరంలో పలు ప్రాంతాల్లో ఉన్న పంట కాలువలను రాజకీయ నాయకులు ధన సంపాదనే ధ్యేయంగా చేసుకొని భారీ కట్టడాలు నిర్మించి వ్యాపారాలు చేస్తూ తమ జేబులు నింపుకుంటున్నారు. వరదలు సంభవించిన సమయంలో నగరాన్ని ఆ వరద నీరు చుట్టుముట్టకుండా కాపాడాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే పంట కాలువలు నుంచి నీరు ప్రవహించేందుకు అడ్డుగా నిర్మించి ఉన్న రాజకీయ నాయకులు కట్టడాలను ముందుగా తొలగించాలని ప్రజలు గుసగుసలాడుతున్నారు. రాజకీయ నాయకులకు చెందిన కట్టడాలను తొలగించిన అనంతరం నిరుపేదల ఇళ్లను తొలగించాలని, అందుకు విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరిస్తే ప్రజల నుంచి ప్రభుత్వానికి వ్యతిరేకత పుట్టుకొస్తుంది.

వీక్షణం


సన్మానిస్తున్న దృశ్యం

ఐఎంఎ అధ్యక్షుడికి అభినందనలు

ప్రజాశక్తి-నెల్లూరు

కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పొగతోటలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డా.సి. అమరేంద్ర నాథ్ రెడ్డి, మెడికల్ సొసైటీ చైర్మన్ డా.వై.రాములను మర్యాదపూర్వకంగా కలిసి శుభాభినందనలు తెలియజేశారు. శనివారం నగరంలో ఐఎంఎ అధ్యక్షులను కలిసిన పీ.హెచ్.పీ జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడుతూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యులకు ఒక గైడ్ లా ఉపయోగపడుతుందనడంలో సందేహం లేదన్నారు. నగర బ్రాంచ్ అధ్యక్షులు ఐఎంఎ ని ఇంకా ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్తారన డంలో అతిశయోక్తి లేదన్నారు. వైద్యులకు కావలసిన సలహా, సహకారాలు అందిస్తూ వైద్య విధానంలో నూతన ప్రక్రియలు తెలియజేసేందుకు కూడా ఐఎంఎ తోడ్పడుతుందని తెలిపారు. ఇంకా వారి సమస్యలు పరిష్కరించడంలో ముందు ఉంటుందని. అన్ని సంఘాల కన్నా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కు ప్రత్యేక గౌరవం, గుర్తింపు ఉందని కొనియాడారు. వైద్యుల సంక్షేమానికి కృషి చేయడంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ సి.అమరేంద్ర నాథ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు గ్రామాలలో ప్రాథమిక వైద్య సేవలు అందిస్తూ క్లిష్ట తరమైన కేసులు వచ్చినపుడు దగ్గరలోని పి.హెచ్.సి లకు అన్ని సౌకర్యాలు ఉన్న హాస్పిటల్ రిఫర్ చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంట్ల శేషయ్య, ఉప్పలపాటి రామదాసు, ఏవి రాఘవులు, ఎం.శ్రీధర్ రావు, బి.శంకర్రావు, టి.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఎల్ఎ సోమిరెడ్డి

కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరించండి

ప్రజాశక్తి-నెల్లూరు+కృష్ణపట్నం పోర్టుకు సంబంధించిన కంటైనర్ టెర్మినల్ ను పునరుద్ధరించేందుకు సహకరిం చాలని కోరుతూ కేంద్ర పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీనివాసవర్మకు, సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.శనివారం నగరంలోని విఆర్‌సి క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన ఫిష్‌ఫెస్టివల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులతో కలిసి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మతో మాట్లాడుతూ కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ మూసివేయడంతో 10 వేల మంది ఉద్యోగాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి పన్నుల రూపంలో ఏడాదికి వెయ్యి కోట్ల రూపాయల ఆదాయం పోయిందని వాపోయారు. ఈ నేపథ్యంలో కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరణ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోవాలని అభ్యర్థన చేశారు.

ఉత్తర కాలువకు నీరు విడుదల


ఎంఎల్ఎను సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కలిగిరి

మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో కాలు మోపిన పెన్నమ్మ కు పాడిపంటల సమద్ధిగా పండాలి అంటూ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పసుపు కుంకుమ పూలు,చీర సమర్పించి కొబ్బరికాయ కొట్టి మంగళ హారతి ఇచ్చి స్వాగతం పలికారు. గత నెల 28వ తేదీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కలిసి ఉదయగిరి ప్రాంతానికి 700 క్యూసెక్కుల నీరు కావాలని తెలిపి సోమశిల ఎస్ఇ ద్వారా ఉత్తర కాలువకు నీటిని విడుదల చేయించారు. ఆ నీరు మర్రిపాడు, అనంతసాగరం,ఆత్మకూరు, ఏఎస్ పేట, కలిగిరి, కొండాపురం మీదుగా రాళ్లపాడు ప్రాజెక్టుకు చేరుకుంటుంది. ఈ సందర్భంగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ స్థానిక మండల నాయకులు, రైతులతో కలిసి ఉత్తర కాలువ ద్వారా నీరు ప్రవహిస్తున్న జిర్రావారిపాలెం ప్రాంతంలో అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించి పెన్నమ్మకు మంగళహారతి ఇచ్చారు. గంగమ్మ నిరంతరాయంగా మెట్ట ప్రాంతంలో ప్రవహిస్తూ ఈ ప్రాంతాన్ని పాడిపంటలతో సస్యశ్యామలం చేయాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత రైతులు ఉత్తర కాలువకు కల్వర్టు ఏర్పాటు చేస్తే సుమారు 500 ఎకరాలు లోకి వెళ్ళి సాగు చేయుటకు సులభతరంగా ఉంటుందని తెలియజేశారు. తప్పకుండా అధికారులతో మాట్లాడి కల్వర్టు ఏర్పాటు చేయించుటకు కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. అదేవిధంగా కావలి దుత్తలూరు హైవే రోడ్డుకు ఇరువైపులా జిర్రావారిపాలెం వద్ద డ్రెయినేజీ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే తెలిపారు. హైవే కాంట్రాక్టర్ తో మాట్లాడి డ్రెయినేజీ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో కలిగిరి మండల కన్వీనర్ బిజ్జం కృష్ణారెడ్డి, చీమల తాతయ్య, బాసం నరసింహ నాయుడు, బొల్లినేని వెంకట రామారావు, వెంగప్పనాయుడు, కాకు మహేష్, కలిగిరి మండల జనసేన అధ్యక్షుడు బండారు లక్ష్మీనారాయణ, మన్నేటి వెంకటరెడ్డి, గంగోటి రఘునాథ రెడ్డి, దామా మహేశ్వర రావు, రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం


సబ్‌స్టేషన్ ప్రారంభానికి వెళుతున్న మంత్రి నారాయణ

ప్రజాశక్తి-నెల్లూరు

బోడిగాడి తోట ప్రాంతంలో రూ.3.60లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కె.వి.విద్యుత్ సబ్ స్టేషన్ ను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖమాత్యులు పొంగూరు నారాయణ ప్రారంబించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ఈ నూతన సబ్ స్టేషన్ ను 3.60 కోట్లతో పూర్తి చేశామన్నారు. ఈ సబ్ స్టేషన్ లో 5 ఎం.వి.ఏ పవర్ ట్రాన్స్ఫరర్ ఏర్పాటు చేశారని, ఈ సబ్ స్టేషన్ నుండి 11 కేవీ నాలుగు ఫీడర్లు,33 కెవి రెండు ఫీడర్లు లను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ నూతన సబ్ స్టేషన్ వల్ల సత్యనారాయణపురం, నేత నగర్, శ్రీనివాస్ నగర్ ,చెక్ పోస్ట్, జాకీర్ హుస్సేన్ నగర్, జీనిగల వారి వీధి, శెట్టిగుంట రోడ్డు, బోడిగాడి తోట లకు మెరుగైన విద్యుత్తును అందించగలమని తెలిపారు. ఈ సబ్ స్టేషన్ కింద గృహ వినియోగదారులు 6570, వాణిజ్య వినియోగదారులు 720, హెచ్.టి. 7, నగరపాలక సంస్థలు 68 సర్వీసులకు నిరంతరం మెరుగైన విద్యుత్ ను అందించగలమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పి.రూప్ కుమార్ యాదవ్, మామిడాల మధు, 5 వ డివిజన్ ఇంఛార్జి రవి చంద్ర, విద్యుత్ శాఖ అధికారులు కోరిన విధంగా ఈ సబ్ స్టేషన్ పక్కన ఉండే డంపింగ్ యార్డ్ ను అత్యంత సుందరమైన పార్కుగా ఏర్పాటు చేయిస్తానని తెలిపారు మరియు సర్వేపల్లి కాల్వ మీద ఉన్న మిలీనియం పార్క్ లో ఉండే విద్యుత్ రెవెన్యూ కార్యాలయం సర్వేపల్లి కాలువ మీద ఉన్నది కాబట్టి మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి వెంటనే రివిటిమెంట్ వాల్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు మంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది. కార్యక్రమంలో సూపరిండెంట్ ఇంజినీర్ వి.విజయన్ , నగర ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.శ్రీధర్ ,ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కన్స్ట్రక్షన్ పరందమయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శేషాద్రి బాలచంద్ర, రాఘవేంద్రం, సుధాకర్,అనిల్ కుమార్(రిటైర్డ్), డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సునీల్,కిరణ్ అసిస్టెంట్ ఇంజనీర్స్ విజయ కుమార్,సురేష్,గోపాల కృష్ణ,ముని శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులు మాకొద్దు

ప్రజాశక్తి- కొడవలూరు:బెల్ట్ షాపులు మాకు వద్దు అని.. వాటి వల్ల మా కాపురాలు గుల్లవుతున్నాయని.. మా కుటుం బాలు నాశనం అవుతున్నాయని బెల్ట్ షాప్ దా రుల కు మద్యం ఇవ్వద్దని అఖిల భారత్ మహిళా సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు బెల్లం కొండ నాగమ్మ చెప్పారు. ఆమె ప్రజాశక్తితో మాట్లా డుతూ కొడవలూరు మండలం యల్లాయ పాలెం గ్రామంలో దాదాపు 20 బెల్ట్ షాపులు ఉన్నాయన్నారు. కేవలం కూలి పనిపై ఆధారపడి బతికే ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలో ఈ గ్రామంలో నివసిస్తున్నారని వాడికి కావలసిన నిత్యవసరాలు కన్నా అధికంగా ఎక్కడ మద్యం దొరుకుతుందని వాపోయారు. నిత్యం మద్యం సేవిస్తూ ఉండడంతో మా కుటుంబాలు నాశనం అవుతున్నాయ

రియల్టర్ మాయాజాలం..!

-పారుదల కాలువ మాయం.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఇటీవల కాలంలో భూములకు డిమాండ్ ఏర్పడింది. దాంతో భూముల ధరలకు భారీగా రెక్కలొచ్చాయి. అదే సమయంలో ఎన్నడూ లేనివిధంగా, మరెక్కడా చూడని విధంగా లే అవుట్లు ఏర్పాటవుతున్నాయి. అంతవరకూ ఒకే. అయితే లేఅవుట్ల ఏర్పాటు, ఇతర నిర్మాణాల్లో ప్రభుత్వ భూములు, చెరువులు, కాలువలు ఆక్రమ ణకు గురవుతుండడమే అభ్యంతరకరం. లేఅవుట్ల ఏ ర్పాటులో రియల్ ఎస్టేట్ వ్యాపారులు కాలువలను పూడ్చివేసి ప్లాట్లు వేసి దర్జాగా అమ్మేస్తున్నారు. ఫలితంగా పొలాలకు సాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుండడమే కాకుండా ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి పడుతోంది. ప్రస్తుతం ఈ పరిస్థితి తోటపల్లిగూడూరు మండ లం వరిగొండ పంచాయతీలో ఏర్పడింది. వరిగొం డ పంచాయతీ బిట్- 2 (రావూరువారికండ్రిగ) పరిధిలో కాకుపల్లి ప్రాంతానికి చెందిన ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి సర్వే నంబర్ 902/2 లోని సుమారు ఆరు ఎకరాల విస్తీ ర్ణంలో లే అవుట్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ లే అవుట్ మీదుగా పొలాలకు సాగునీటిని సరఫరా చేసే పారుదల కాలువ (ఇసక కాలువ) వెళ్తోంది. సుమారు 25 సెంట్ల విస్తీర్ణం కలిగి వున్న ఈ ఇసక కాలువను కూ డా ఈ రియల్ ఎస్టేట్ వ్యాపారి దర్జాగా ఆక్రమించుకొని అందులో రోడ్డు నిర్మించడం గమనార్హం. ఈ ప్రాంతంలో అంకణం స్థలం విలువ ఒకటిన్నర లక్ష నుంచి 2 లక్షల వ రకు ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ లెక్కన ఈ రియల్టర్ ఆక్రమించిన ప్రభుత్వ భూమి విలువ 40 నుం చి 50 లక్షల రూపాయలపైనే వుం టుంది. ఈ ఆక్రమణ ల పర్వంపై అధికారులు చర్యలు తీసుకోక పోవడం పట్ల పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత శా ఖల అధికారులు రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆక్రమించుకొ న్న కాలువను విడిపించి ఆక్రమణ దారునిపై చర్యలు తీ సుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై వివ రణ కోరేందుకు ప్రయత్నించగా తహశీల్దార్ స్పందించ లే దు.




లోక్‌అదాలత్‌చైర్మన్,న్యాయాధికారి శ్రీరామ శ్రీనివాసరావు

గర్భస్థ శిశువును గుర్తించడం నేరం

ప్రజాశక్తి-కోవూరు :గర్భస్థ శిశువును పరీక్షల ద్వారా గుర్తించడం నేరమని జిల్లా శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్, న్యాయాధికారి శ్రీరామ శ్రీనివాసరావు అన్నారు. స్థానిక స్త్రీశిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో శనివారం జరిగిన విధాన్ సే సమాధాన్ మహిళా ప్రత్యేక న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు.గర్భస్థ శిశువును గుర్తించి భ్రూణ హత్యకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. మహిళలకు ఉచితంగా న్యాయస హాయం అందించేందుకు న్యాయసేవా సంఘం ప్రతి కోర్టులోనూ ఉందన్నారు. మహిళలు తమపై ఎలాంటి అఘాయిత్యం జరిగినా పోలీసుస్టేషన్ ఫిర్యాదు చేయాలన్నారు. న్యాయసహాయం అందించే ందుకు న్యాయాధికారులు, న్యాయ వాదులు ఉన్నారని వివరించారు. కార్యక్రమంలో మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, సీనియర్ సివిల్ న్యాయాధికారి చైతన్య, జిల్లా రిసోర్సు పర్సన్లు కె.స్వరూప, ఎన్ ప్రశాంతి, సీడీపీఓ జ్యోతి, నామినేటెడ్ సభ్యుడు వి.రాంబాబు, న్యాయవాది శ్రీజ మాట్లాడారు.

జ్వాలాముఖి సన్నిధిలో ఎంఎల్ఎ సోమిరెడ్డి

ప్రజాశక్తి -తోటపల్లిగూడూరు:సర్వేపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మండలంలోని వరిగొండ గ్రామంలో వెలసిన శ్రీ జ్వాలాముఖి అమ్మ వారి సన్నిధిలో గడిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తాతా శ్రీనివాసులు పర్య వేక్షణలో ఆలయ అర్చకులు బొడ్డు పల్లి శ్రీనివాసన్, బొద్దుపల్లి మోహన్ కృష్ణ, చైతన్య ఆధ్వర్యాన సోమిరెడ్డి జ్వాలా ముఖి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డికి సంప్రదాయ స్వా గతం పలికి ప్రత్యేక పూ జల అనంతరం ఆలయ మర్యా దలతో ఘనంగా సత్కరించారు. జ్వాలా ముఖి అమ్మ వారి ఆశీ స్సులతో ప్రజలందరూ సం తోషంగా ఉండాలని ఆకాంక్షిం చారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు కోడూరు శ్రీనివాసుల రెడ్డి,ఉప్పల కిషోర్ గౌడ్, నాయకులు, కార్య కర్తలు,పాల్గొన్నారు.


మంత్రితో మాట్లాడుతున్న దృశ్యం

జర్నలిస్టులకు రైల్వే పాస్‌లను పునరుద్ధించాలి

ప్రజాశక్తి-నెల్లూరు:జర్నలిస్టులకు రైల్వే పాస్‌లను పునరుద్ధించాలని కోరుతూ, కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసశర్మకు ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. నెల్లూరు పర్యటన సందర్భంగా శనివారం ఆ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఐ.మలి కార్జున్, శ్రీనివాసశర్మకు వినతి పత్రం అందజ ేశారు. రైల్వే పాస్‌లు లేక జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయనకు విన్నవించారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ కరోనా వైరస్ దేశంలో విజృంభిస్తున్న సమయంలో రైల్వే పాస్‌లను జర్నలిస్టులకు నిలుపుదల చేశారని తెలిపారు. మరలా రైల్వే పాస్ లను జర్నలిస్టులకు ఇవ్వలేదని తెలిపారు. గత తరహాలో జర్నలిస్టులకు రైల్వే పాసులను పునరుద్ధకరించాలని కోరారు. అక్రిడిటేషన్ కలిగిన ప్రతి జర్నలిస్టుకు రైల్వే పాసులను మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అత్యవసర సమయంలో సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుం దన్నారు.